క్లుప్తంగా

'ప్రజా సేవ సంతృప్తినిచ్చింది'



రఘునాథపల్లి: ఐదేళ్లు ఎంపీపీగా ప్రజలకు సేవ చేయడం సంతృప్తినిచ్చిందని మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. ఎంపీపీగా పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో మండలంలోని కోమల్ల స్వగృహంలో మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి–నరేందర్ దంపతులను శనివారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ తన పదవీ కాలంలో అధికారంలో లేక పోవడం.. రెండేళ్లు కరోనా కారణంగా అభివృద్ధి చేయలేక పోయామన్నారు. పదవులున్నా, లేకున్నా ప్రజల పక్షాన ఉంటూ మండల అభివృద్ధికి పాటుపడుతామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ బండి యాదగిరిగౌడ్, నాయకులు తాటికొండ వెంకటేష్‌యాదవ్, మంకెన అన్నపురెడ్డి, బొల్లపల్లి కుమారస్వామి, అంబటి అరుణ, వెంకటేశం, మేకల మురళి పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ



జనగామ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎయిడెడ్ ఏబీవీపీ హైస్కూల్‌లో విద్యార్థులకు టీచర్స్ సహకారంతో ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ పేద పిల్లలకు టీచర్లు బుక్స్, పెన్నులను అందించడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభ, కిరణ్, వాసు, శశికళ, రాజ్యలక్ష్మి, విజయ్, పీఈటీ నాగరాజ్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేజింగ్ లాపరోటమి సర్జరీ



స్టేషన్‌ఘన్‌పూర్: అనుమానిత గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న ఓ పేషెంట్‌కు మొదటిసారిగా ఘన్‌పూర్‌లో స్టేజింగ్ లాపరోటమి సర్జరీని స్థానిక బస్టాండ్ సమీపాన ఉన్న ఆద్య హాస్పిటల్‌లో శనివారం విజయవంతంగా చేపట్టారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ శ్రీవాణి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో ఇలాంటి సర్జరీలు హనుమకొండ, హైదరాబాద్ తదితర పట్టణాల్లోని ఆస్పత్రుల్లో చేసేవారని, అయితే ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో మొదటిసారిగా ఇక్కడ చేసినట్లు తెలిపారు. మండలంలోని కోమటిగూడెంకు చెందిన పేషెంట్ అనుమానిత గర్భాశయ కేన్సర్‌తో స్థానిక ఆద్య హాస్పిటల్‌లో చేరిందన్నారు. సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ దుస్స వినోద్‌కుమార్ టీమ్ ఆధ్వర్యంలో స్టేజింగ్ లాపరోటమి సర్జరీని విజయవంతంగా చేశారన్నారు. సర్జరీలో డాక్టర్ రాకేష్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

ఆలయ భూమి పరిశీలన



స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ సమీపాన ఉన్న తిరుమలనాథ స్వామి ఆలయ భూమిని దేవాలయ ఈఓ, డీఈతో కలిసి ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలనాథ స్వామి దేవాలయ భూమి అన్యాక్రాంతం అవుతుందని వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు సందర్శించినట్లు తెలిపారు. సర్వే 641లో దేవస్థానానికి సంబంధించి ఉండాల్సిన ఎకరం 29 గుంటల భూమి ఉందన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ఆక్రమణ జరగలేదని, భవిష్యత్‌లో ఎవరైనా దేవస్థాన భూమినిగాని, ప్రభుత్వ భూమినిగాని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తే శాఖాపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఆర్‌ఐ రవీదంర్, ఈఓ వంశీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రాజు తదితరులు ఉన్నారు.

సమస్య పరిష్కరించాలని నిరసన



చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు సేద తీరే అంగడి ప్రదేశం వర్షానికి బురదమయమై ఇబ్బంది కలిగిస్తోందని, సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని భక్తులు, స్థానికులు కోరారు. ఈ మేరకు శనివారం ఆలయ మాజీ చైర్మన్ మూల నాగరాజు ఆధ్వర్యంలో బురదలో నిలబడి నిరసన తెలిపారు. తౌటి సునీల్, బాల్నె నాగరాజు, గొల్లపల్లి సారయ్య, సాంబరాజు, చంద్రగిరి జమ్మయ్య, ఓర్సు సాంబరాజు, రాకేష్, గణేష్ పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

స్టేషన్‌ఘన్‌పూర్: స్వాతంత్య్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్‌రామ్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మారపాక రవి, మాజీ జెడ్పీటీసీలు మారపాక రవి, గుర్రం యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

జనగామ రూరల్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రవీందర్, రాజశేఖర్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

జగ్జీవన్‌రామ్ వర్ధంతిని డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, జనసేన తదితర సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపాన ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, జనసేన నాయకులు చాడ ఏలియా, గాదె శ్రీధర్, గాదె పృథ్వీ పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజయ్య తదితరులు

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తిలో జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు కృష్ణమూర్తి, యూత్ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, ఈరవెన్ను గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, లొంక దేవేందర్, రాజు, ఐలయ్య, రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: బాబూ జగ్జీవన్‌రావ్ వర్ధంతిని దళిత నాయకులు, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తాటికాయల రాజేందర్, తాటికాయల యాకయ్య, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: జగ్జీవన్‌రామ్ వర్ధంతిని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలలు వేసి నివాళులర్పించారు. పాకాల కుమారస్వామి, అల్వాల రాజు, నర్సింగారావు, మల్యాల బాలనర్సయ్య, కర్రె శ్రీనివాస్, పైస భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా

జఫర్‌గఢ్: పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా ఇస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. మండలంలోని కూనూర్ గ్రామానికి చెందిన పోతోజు రేవతమ్మకు వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.లక్ష 60 వేల చెక్కును హనుమకొండలోని తన నివాసంలో ఎంపీ బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాటం రాజిరెడ్డి, గడ్డం ధనుంజయతో పాటు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంపీ కడియం కావ్య

భూసార పరీక్షలు తప్పనిసరి



రైతుకు సెల్‌ఫోన్ యాప్‌ను తెలియజేస్తున్న కన్నయ్య

నర్మెట: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా ఎరువులు వాడుకోవాలని ఏఈఓ గోనెల కన్నయ్య అన్నారు. మండలంలోని వెల్దండ, అమ్మాపురం, కన్నెబోయినగూడెంలలో వ్యవసాయ క్షేత్రాలను శనివారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలతో పంటకు అవసరమైన ఎరువులను మాత్రమే వాడి అదనపు దిగుబడి పొందడంతోపాటు సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. పచ్చిరొట్ట, జీలుగ, జనుము, పిల్లిపెసర, పశువులపెంట భూసారాన్ని పెంచుతాయని చెప్పారు. వర్మికంపోస్టును ప్రతీ రైతు తయారు చేసుకుంటే మంచి ఫలితాలను ఇస్తుందని, సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని అన్నారు.

తుగ్లక్‌పాలన సాగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

● మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్‌పాలన సాగిస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి ఏడు నెలలు గడుస్తున్నాయని, ఏడు నెలల్లో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. సీఎంకు ఒక ఎజెండా, ఒక విజన్ ఉండాలని, రేవంత్‌రెడ్డి ఎలాంటి విజన్ లేకుండా కేవలం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాల పేర్లు మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రైతుల సమస్యలు పట్టడం లేదని, పెంచిన పింఛన్లు దేవుడెరుగు గాని కనీసం పాత పింఛన్లయినా అందించాలని వృద్ధులు వాపోతున్నారన్నారు. ఘన్‌పూర్‌లో కారు గుర్తుతో గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీ చేయాలని సవాల్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, ఘన్‌పూర్ మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్, నాయకులు ఆకుల కుమార్, పి.మహేందర్‌రెడ్డి, కె.సోవిరెడ్డి, కనకం గణేష్, యేసుబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య

సీలింగ్ భూమిని ఇప్పించి న్యాయం చేయండి



చిల్పూరు: సీలింగ్ భూమి దున్నుకోమని 2013లో తన వద్ద డబ్బులు తీసుకొని వేరొకరికి పట్టా చేసిన వారిపై అధికారులు చర్య తీసుకుని భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన మార్క సారయ్య కోరాడు. తనకు న్యాయం చేయాలని శనివారం సీలింగ్ భూమి వద్ద సారయ్య మాట్లాడాడు. గ్రామానికి చెందిన గొంగిడి కృష్ణమూర్తి, గడ్డం సిద్ధయ్య గ్రామంలోని సమ్మక్క–సారలమ్మ గద్దెల ప్రాంగణం సమీపంలో 3 ఎకరాల సీలింగ్ భూమికి 2013లో రూ. 2.25 లక్షలు ఇచ్చి దున్నుకోమని చెప్పారని, ఐదేళ్లు సాగుచేసుకున్నాక 2018లో సాదాబైనమాలో పట్టాలు చేసే సమయంలో తన 3 ఎకరాలు పట్టా చేయిస్తామని వేరొకరి పేర చేయడంతో వారిని ప్రశ్నించానన్నాడు. అయితే నీ పేర భూమి లేదనడంతో తన డబ్బులు ఇవ్వమంటే ఇవ్వకుండా మోసం చేస్తున్నారని రారయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరాడు. కాగా, తమపై సార య్య చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని గొంగిడి కృష్ణమూర్తి, గడ్డం సిద్ధయ్యలు చెప్పారు. ఈ విషయంలో విచారణకు తాము సిద్ధమని, అతని వద్ద డబ్బులు తీసుకున్నట్లు, భూమి అమ్మినట్లు కాగితాలు ఉంటే ఎక్కడ చర్చకైనా సిద్ధమని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



దాతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నర్మెట: మండల కేంద్రంలోని కాకతీయులనాటి అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా పునఃనిర్మాణం పనులు చేపట్టారు. కాగా, స్థానికుడైన బత్తుల కరుణాకర్ రూ. 50 వేలు తనవంతుగా శనివారం ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం పురాతన ఆలయాలను కాపాడుకోవడం మన బాధ్యత, అదృష్టమని, భక్తులు ఇతోదికంగా సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ దాతను సన్మానించింది. కార్యక్రమంలో జంగిటి అంజయ్య, ప్రెజ్ఞాపురం శ్రీధర్, కాశెట్టి బాలు, మూల చందర్, గోపగోని నరేష్, కింద బాలయ్య, దొండకాయల కుమార్, కల్లూరి గణేష్, ఎర్రబోయిన మహేందర్, బిర్రు రాజేష్, బండి రాజు, ప్రెజ్ఞాపురం ఆంజనేయులు, సంపత్ పాల్గొన్నారు.

మహిళలపై పిడిగుద్దులు..

● అడ్డుకున్న వ్యక్తులకు సైతం బెదిరింపులు

జనగామ: పట్టణంలోని ధర్మకంచ ఏరియాలో ఓ వ్యక్తి మహిళలపై దాడి చేసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. కాలినడకన వెళ్లే వృద్ధ మహిళలను వ్యక్తి పిడిగుద్దులతో విచక్షణ రహితంగా దాడి చేసి, అడ్డుకునే వారిని సైతం బెదిరించడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాలనీవాసులు 100 డయల్ చేయడంతో.. పోలీసులు చేరుకున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామలోని హౌజింగ్‌బోర్డు(సంజయ్‌నగర్)కు చెందిన వృద్ధురాలు కాగితాల లక్ష్మి పాలు అమ్ముకునేందుకు అక్కడకు వచ్చింది. రోడ్డుపై నిల్చున్న సదరు వ్యక్తి ఆమెపై దాడి చేస్తూ తీవ్రంగా గాయపరిచాడు. గమనించిన స్థానికులు వ్యక్తిని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ మరింత రెచ్చి పోయాడు. పక్కనే డబ్బా దుకాణం నడుపుకుంటున్న పులి ప్రమీల షాపులోకి వచ్చి సరుకులను చెల్లాచెదురు చేసి కొట్టేందుకు ప్రయత్నించాడు. ఆమె అడ్డుకోవడం, స్థానికుల బలం పెరగడంతో వ్యక్తి పారిపోయి దగ్గరలోని మరో కాలనీకి వెళ్లాడు. అక్కడ సైతం ఇద్దరిపై దాడి చేయగా, పెద్ద ఎత్తున గుమికూడిన జనం పట్టుకుని పోలీసులకు అప్పగించారు.



వ్యక్తి చేతిలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు, వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చిల్పూరు: మండల కేంద్రంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పెండ్యాల దిలీప్, వెలిశాల శ్రీనివాస్, తోట రంజిత్, సతీష్, గాదె లింగయ్య, సాదం రామరాజు, జగన్, సంపత్‌రాజు, మారబోయిన రమేష్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: గొప్ప సంస్కర్త శ్యామప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని పంచగుళ్ల సమీపంలో ఆయన జయంతి వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు దుంపలి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. పెనుగొండ సోమేశ్వర్, పబ్బ సంతోష్, వేల్పుల దేవరాజ్, ఈర్ల రాజు, సురేశ్, రాజు, మహేశ్, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.



చిల్పూరు: నివాళులర్పిస్తున్న నాయకులు

కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలి



జఫర్‌గఢ్: పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంఘం నాయకులు, రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ఆంజనేయులుకు అందజేశారు. సంఘం నాయకులు పిన్నింటి సమ్మయ్య, మూడిక కొమురయ్య, నీరటి కొంరయ్య, పిన్నింటి సత్తన్న, ఎర్ర రవి, మంచాల బుచ్చన్న, మంచాల రాజలింగం, ఐలయ్య పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడి మృతి



నీలారపు ఎర్రయ్య (ఫైల్)

జనగామ/దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, గ్రామ తొలి సర్పంచ్ నీలారపు ఎర్రయ్య (98) జనగామ పట్టణంలోని ఆయన స్వగృహంలో శనివారం మృతి చెందారు. విస్నూర్ దేశ్‌ముఖ్ ఆగడాలను అంతమొందించేందుకు ఆవిర్భవించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఎర్రయ్య తొలిసారి జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఈ క్రమంలోనే అంకితభావంతో గ్రామాభివృద్ధికి పాటుపడిన ఎర్రయ్యను మరోరెండు సార్లు సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ప్రజాప్రతినిధిగా రాణించే క్రమంలో అప్పటి జనగామ ఎమ్మెల్యే కాసాని నారాయణకు స్వయాన బావ కావడంతో రాజకీయంగా మరింత ఎదిగేందుకు జనగామకు మఖాం మార్చారు. ఆ తర్వాత జిల్లా కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం క్రియాశీలకంగా పని చేశారు. ఎర్రయ్యకు కుమారుడు, కూతురు ఉన్నారు. కాంగ్రెస్ నాయకులతోపాటు ప్రముఖులు, మండల ప్రజలు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. జనగామ–సూర్యాపేట రహదారి దేవరుప్పుల చౌరస్తాలో ఎర్రయ్య చిత్రపటానికి దేవరుప్పుల గ్రామస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్

కొడకండ్ల/చిల్పూరు/జఫర్‌గఢ్/పాలకుర్తి/బచ్చన్నపేట: జూనోసిస్ డేను పురస్కరించుకొని జిల్లాలోని పశు వైద్యశాలల్లో శనివారం పెంపుడు కుక్కలకు డాక్టర్లు రేబిస్ నివారణ వ్యాక్సిన్లు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని సూచించారు. కుక్క కరిచిన వెంటనే టీకాలు వేసుకోవాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్లు నరేశ్, అనేశ్, గుర్రం రామారావు, మౌనిక, వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ నరేశ్

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

దేవరుప్పుల: యువత జీవిత వినాశనానికి కారణమవుతున్న మత్తు పదార్థాలను ఎవరూ విక్రయించినా సదరు వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పలు దుకాణాలను ఆయన స్థానిక ఎస్సై ఎస్.చెన్నకేశవులుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాన్‌డబ్బా నిర్వాహకులు బి.నవీన్, శివకృష్ణల వద్ద గుట్కా తదితర ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై ఎస్ చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది అశోక్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కొడకండ్ల: గ్రామాల పర్యటనలో భాగంగా అక్కడ ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ తెలిపారు. శనివారం రేగుల, రేగుల తండాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించి ఆయా గ్రామాల్లోని సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, నాయకులు అంజయ్య, సునీల్‌రెడ్డి, యాకేష్, భిక్షపతి, శివకుమార్, అనీల్‌రెడ్డి, ప్రవీణ్‌నాయక్, వేణు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



జనగామ రూరల్: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు గోళ్ళ శోభన్‌బాబు ఆధ్వర్యంలో హలో మాదిగ..చలో ఈదుముడి కరపత్రాలను శనివారం జనగామ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని ఈదుముడి గ్రామంలో ఆదివారం నిర్వహించే మాదిగ మహాజాతరను విజయవంతం చేయాలన్నారు. నాయకులు చేరిపెల్లి కృష్ణ, కరుణాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఊర కుక్కల దాడిలో బాలుడికి గాయాలు



బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలో ఊర కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నిడిగొండ సునీత, అశోక్ దంపతుల కుమారుడు సాయి నర్సరీ చదువుతున్నాడు. ఇంటి ముందు ఆడుకుంటుండగా ఊర కుక్కలు బాలుడిపై దాడి చేసి కరవడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే అదే వీధిలో మరో బాలుడిపై ఊర కుక్కలు దాడికి ప్రయత్నించగా బాలుడి అరుపులకు ఇళ్లలోని వారు బయటకు వచ్చి కర్రలతో తరిమేయడంతో వెళ్లిపోయాయి. గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

బాధ్యతల స్వీకరణ

పాలకుర్తి: పాలకుర్తి మండల నూతన తహసీల్దార్‌గా పొట్టబత్తుల శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన వెంకటేశం హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న శ్రీనివాస్ పాలకుర్తి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

పంచరాయ భూములు పేదలకు పంపిణీ చేయాలి

చిల్పూరు: శ్రీపతిపల్లిలోని సర్వే నంబరు 70లోని 46 ఎకరాల 21 గుంటల పంచరాయ భూమిని పేదలకు పంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళ్లపెల్లి జనార్దన్ అధికారులను కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం ఈవిషయంపై ఇన్‌చార్జ్ తహసీల్దార్ విమలకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర సమితి నాయకురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సముద్రాల రాజు, మండల కార్యదర్శి పిట్టల కుమారస్వామి, మండల సహాయ కార్యదర్శి భువనగిరి కుమార్, ఆవుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్

కొడకండ్ల: తెలంగాణ కళా వేదిక రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన జవ్వాజి ప్రవీణ్‌కుమార్ నియామకమైనాడు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు.

ఆర్డర్ కాపీల అందజేత

బచ్చన్నపేట: జూనియర్ పంచాయతీ కార్యదర్శి నుంచి గ్రేడ్–4గా రెగ్యులరైన వారికి ఇన్‌చార్జ్ డీపీఓ అనిల్‌కుమార్ ఆర్డర్ కాపీలను శనివారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు భరత్‌కిషోర్, కవిత, అలాగే జిల్లాలో సునీల్, సురేందర్‌బాబు, ఆంజనేయులు, శేఖర్, మోహన్, రాజు, దిలీప్, శ్రీకాంత్, చలపతి, అనిల్ గ్రేడ్ 4గా రెగ్యులర్ అయిన వారిలో ఉన్నారు. ప్రభుత్వం వారిని గుర్తించినందులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన రజకసంఘం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఘన్‌పూర్ రజక సంఘం నాయకులు శనివారం హనుమకొండలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఈనెల 11వ తేదీన ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను కోరుతూ ఆహ్వానపత్రం అందజేశారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

జనగామ రూరల్: పట్టణంలోని క్లాం రోడ్డులో పోలీసులు శనివారం పెట్రోలింగ్ చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని సోదా చేయగా గంజాయి లభించడంతో వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలోని వడ్లకొండకు చెందిన గుండె సాయితేజ, పట్టణానికి చెందిన నంగునూరి ప్రేమ్ లెస్లీ ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 400 గ్రాములు గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. వాటి విలువ రూ.4 వేలు ఉంటుందన్నారు. సీఐ రఘు కేసు నమోదు రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్

నర్మెట: మండల ప్రాదేశిక సభ్యుల పదవీకాలం బుధవారంతో ముగియడంతో ప్రత్యేక అధికారిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎస్. శ్రీనివాస్ శనివారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడీఓ (ఎఫ్‌ఏసీ) బి.అరవింద్ చౌదరి, సిబ్బంది ఎస్.అనురాధ, రఘు, కార్తీక్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సత్కరించారు.